RNI NO. TELTEL 2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎటిటర్ జి. శ్రీనివాస్ సంపుటి 01 సంచిక 448 మంగళవారం 27 మే 2025 పేజీలు:4 వెల 2/-

Simultaneoulsy Published from Andhra Pradesh &Telangana

## జూన్ 2 నుంచి... రెవెన్యూ

**ప్రభుత్వ భూముల పరిరక్షణకు అధికారిక వ్యవస్థ**

**గత వీఆర్ఏ, వీఆర్వోలకు జీపీవోలుగా అవకాశం**

**డిగ్రీ అర్హతతో దరఖాస్తు చేసుకునే వెసులుబాటు**

**రాత పరీక్ష అనంతరం జూన్ 2న ఎంపిక**

**మరోసారి నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశం**

గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను రద్దు చేసే నాటికి.. వీఆర్వోలు, వీఆర్ఏలుగా పనిచేస్తూ ఉండేవారు. రెవెన్యూ వ్యవస్థ రద్దు చేయడంతో వారిని ఇతర శాఖలకు సర్దుబాటు చేశారు.వీరిలో.ఇంటర్ విద్యార్హతతో 5 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన వారు, డిగ్రీ విద్యార్హతతో నేరుగా జీపీవోల కోసం దరఖాస్తులు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది.దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అధికారులు.. కొందరిని రాత పరీక్షకు అర్హులుగా నిర్ధరించారు. పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి జూన్ 2నుంచి ఎంపిక చేసిన గ్రామాల్లో జీపీవోలుగా సేవలు అందించనున్నారు

2




## పాక్ ఏకైక లక్ష్యం భారత్‌తో శత్రుత్వం

**గుజరాత్‌లో ప్రధాని నరేంద్రమోదీ పర్యటన**

**ఘనస్వాగతం పలికిన సొంత రాష్ట్ర ప్రజలు**

**ప్రధాని మోదీపై పూల వర్షం**



2

## రాష్ట్రంలోకి నైరుతి రుతుపవనాలు

**రాగల 4 రోజులు భారీ వర్షాలు!**

**పలు జిల్లాలకు యెల్లో అలర్ట్ జారీ**

**ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు: ఐఎండీ**



నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయని వాతావరణ శాఖ వెల్లడించింది. అంచనా వేసిన సమయం కంటే ముందుగానే వచ్చినట్లు తెలిపింది. ఉత్తర తెలంగాణపై ద్రోణి ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది.

## డబ్బులు ఎవరిస్తారు?



**ఆశించిన స్థాయిలో ముందుకు సాగని ర్మాణాలు**

**తొలుత పెట్టుబడి పెట్టేందుకు విముఖత**

**నిబంధనలతో ఉక్కిరిబిక్కిరి**

**మంజూరు పత్రాలను వెనక్కి ఇస్తున్న పరిస్థితి**

**ధరల పెరుగుదలతో సందిగ్ధంలో లబ్ధిదారులు**

**అప్పు చేసి ప్రారంభిస్తే బిల్లులు వస్తాయో, రావో**

**ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ప్రశ్నలు**

లబ్ధిదారులు పనులు ప్రారంభించేందుకు ముందుకు రావడం లేదు.ఇంటి నిర్మాణం మొదలుపెట్టాలంటే.. కొంత మొత్తంలో అయినా డబ్బు అవసరం. బేస్‌మెంట్ వరకు కట్టాలంటే కనీసం లక్షా యాభైవేల వరకు ఖర్చవుతుంది. బేస్‌మెంట్ వరకు నిర్మాణం పూర్తయ్యాకే లక్ష రూపాయల బిల్లు వస్తుంది. అయితే.. తొలుత లక్షన్నర పెట్టుబడి పెట్టి పనులు ప్రారంభించడం పేదలకు కష్టమవుతోంది. అప్పుచేసి చేసి నిర్మాణం ప్రారంభిద్దామనుకున్నా.. బిల్లులు వస్తాయో, రావోననే ఆందోళన చాలామందిలో ఉంది.ఆర్థికంగా కాస్త మెరుగ్గా ఉన్న లబ్ధిదారులు.. 600 చదరపు అడుగుల విస్తీర్ణంలోపు ఇంటి నిర్మాణానికి ఆసక్తి చూపడం లేదు.

మెదక్, మే 26

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ఆశించిన స్థాయిలో ఊపందుకోవడం లేదు. డబ్బులేని కారణంగా.. నిరుపేద లబ్ధిదారులు ముగ్గు పోసుకునేందుకు ముందుకు రావడం లేదు. మరోవైపు గృహ విస్తీర్ణాన్ని 600 చదరపు అడుగులకు పరిమితం చేయడం కూడా ఈ పథకం ప్రగతికి ప్రతిబంధకమవు తోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. పేదల సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యంగా.. రేవంత్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తీసుకొచ్చింది. మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసింది. ఇళ్ల నిర్మాణానికి అనుమతి పత్రాలు పొందిన 47 వేల 235 మంది లబ్ధిదారుల్లో.. ఇప్పటివరకు కేవలం 17 వేల 982మంది మాత్రమే నిర్మాణ పనులు ప్రారంభించారు. కొందరు అసలు తమకు ఇళ్లు వద్దని చెబుతున్నారు. సిమెంట్, ఇటుక, స్టీలు వంటి వాటి ధరలు భారీగా

మిగతా 2లో

## 'వన్ నేషన్-వన్ ఎలక్షన్' సాధ్యమే

**ఈవీఎంలపై ఆరోపణలు అర్థరహితం**

**తమిళనాడులో బీజేపీ కూటమి గెలవబోతోంది**

**ఎన్నికల్లో తన వంతు పాత్ర పోషిస్తా**

**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్**



వన్ నేషన్- వన్ ఎలక్షన్' దేశానికి అవసరమైన మార్పు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. భారత్?కు ఉన్న సామర్థ్యం రీత్యా వన్ నేషన్ -వన్ ఎలక్షన్ ఆచరణే సాధ్యమేనన్నారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక అంశంపై అవగాహన కల్పించేందుకు చెన్నైలోని తిరువాన్మియూర్‌లోని రామచంద్ర కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన సదస్సుకు పవన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

2


## 'విజయనగరమే నా మొదటి టార్గెట్'

**పేలుళ్ల కుట్ర కేసు నిందితుడు సిరాజ్**

**ముస్లిమేతర ప్రాంతాలే లక్ష్యం**

**కొనసాగుతున్న నాలుగో రోజు విచారణ**

**కీలక వివరాలు రాబట్టిన ఢిల్లీ ఎన్ఐఏ అధికారులు**



2


## హైదరాబాద్‌లో భారీ వర్షం

**ట్రాఫిక్ అంతరాయం**

**రోడ్లపై నెమ్మదిగా సాగుతున్న వాహనాలు**

**తీవ్ర ఇబ్బందులు పడుతున్న వాహనదారులు**

2



## కేటీఆర్‌కు ఏసీబి నోటీసులు

**28న విచారణకు హాజరుకావాలని పిలుపు**

**ఏసీబికి లిఖితపూర్వక సమాచారమిచ్చిన కేటీఆర్**

**సత్యమే విజయం సాధిస్తుంది : మాజీ మంత్రి హరీష్‌రావు**

**రేవంత్ రెడ్డి కుటిల రాజకీయ క్రీడ :ఎమ్మెల్సీ కవిత**

మాజీ మంత్రి, బీఆర్ఎస్‌కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ- కేసులో ఈ నెల 28న విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే, నెలాఖరులో అమెరికా, యూకే పర్యటన షెడ్యూల్ ఇప్పటికే ఖరారైనందున తిరిగి వచ్చిన తరువాత హాజరవుతానని, చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు సహకరిస్తానని, ఫార్ములా ఈ కేసుపై ఏసీబీకి లిఖితపూర్వక సమాచారమిచ్చానని కేటీఆర్ తెలిపారు.

2



## మా బంగారం తిరిగి ఎప్పుడిస్తారు

**ఎస్‌బిఐ ముందు ఖాతాదారుల ధర్నా**

**గతేడాది నవంబర్‌లో రాయపర్తి ఎస్‌బిఐ బ్యాంక్‌లో చోరీ**

**ఖాతాదారులు తాకట్టుపెట్టిన బంగారం చోరీకి గురి**

**497మందికి పరిహారం చెల్లించాల్సి ఉన్న ఎస్‌బిఐ**

**బ్యాంక్ చుట్టూ తిరిగి విసిగిపోయామంటున్న ఖాతాదారులు**




రాయపరి: వరంగల్ జిల్లాలోని రాయపర్తి మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంక్ ముందు ఖాతాదారులు ధర్నా చేపట్టారు. జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళన పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. దీంతో వరంగల్? – ఖమ్మం హైవేపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. తాము తాకట్టుపెట్టిన బంగారం తిరిగి ఇవ్వాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. గతేడాది నవంబర్ 19న రాయపర్తి ఎస్‌బీఐ బ్యాంక్‌లో చోరీ ఘటన చోటు చేసుకుంది. ఖాతాదారులు తాకట్టుపెట్టిన సుమారు 20 కిలోల బంగారం చోరీకి

మిగతా 2లో

## 'విజయనగరమే నా మొదటి టార్గెట్'

విజయనగరం: పేలుళ్ల కుట్ర కేసులో విచారణ ఎదుర్కొంటున్న సిరాజ్ నాలుగో రోజు దర్యాప్తులో వెల్లడించిన కీలక అంశమిది. ఈ పేలుళ్ల కోసం సౌదీ అరేబియాలో శిక్షణ సైతం పొందినట్లు సిరాజ్ అంగీకరించినట్లు తెలుస్తోంది. పేలుళ్ల కుట్ర కేసు నిందితులు సిరాజ్, సమీర్‌ల నాలుగో రోజు విచారణ విజయనగరం పోలీసు శిక్షణ కళాశాలలోనే కొనసాగింది. ఉదయం నుంచి రాత్రి వరకు సాగిన దర్యాప్తులో పేలుళ్లకి సంబంధించి కీలక అంశం వెలుగు చూసింది. విజయనగరమే తన మొదటి టార్గెట్ అని, ప్రశాంతమైన విజయనగరంలో ముస్లిమేతరులు అధికంగా ఉన్న ప్రాంతాలే తన లక్ష్యంగా నిర్ణయించుకున్నానని సిరాజ్ వెల్లడించినట్లు విశ్వసనీయ సమాచారం. హైదరాబాద్‌లో "అహీమ్" సంస్థను ఏర్పాటు చేసిన సిరాజ్, సమీర్, పేలుళ్ల కుట్రకు ఐదు రాష్ట్రాల్లో రెక్కీ నిర్వహించినట్లు మూడో రోజు విచారణలో దర్యాప్తు అధికారులు గుర్తించారు. ఇందులో రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దిల్లీ, బెంగ ళూరు, ముంబయిలో రెక్కీ చేసినట్లు వెలుగులోకి వచ్చింది. అయి తే ఈ ప్రాంతాల్లో ఏపీలో విజయనగరం ఎంపికపై ఎన్ఐఏ, యాంటీ టెర్రరిస్టు స్క్వాడ్, కౌంటర్ ఇంటిలిజెన్స్ అధికారులు నాలుగో రోజు లోతుగా విచారణ చేశారు. ఈ సందర్భంగా సౌదీ, ఒమన్ హ్యాండ్లర్లు, హైదరాబాద్‌లో పేలుళ్లు జరపాలని ఆదేశించారని తెలిపాడు. దీని కోసం సౌదీలో శిక్షణ సైతం పొందానని, అయితే విజయనగరమే తన తొలి టార్గెట్ అని హ్యాండర్లను ఒప్పించినట్లు సిరాజ్ విచారణలో వెల్లడించినట్లు సమాచారం. ఈ క్రమంలో విజయనగరంలోని అత్యంత జనసం దోహ ప్రాంతాలైన మూడు లాంతర్లు, గంటస్తంభం, అష్టలక్ష్మీ కోవెల, రైల్వేస్టేషన్ కూడళ్లను ఎంపిక చేసుకున్నట్లు దర్యాప్తు అధికారుల విచారణలో సిరాజ్ అంగీకరించినట్లు తెలుస్తోంది.

## మా బంగారం తిరిగి ఎప్పుడిస్తారు

గురైన విషయం తెలిసిందే. తమ బంగారం తిరిగి ఇవ్వాలంటూ కొన్నాళ్లుగా ఖాతాదారులు బ్యాంకు చుట్టూ తిరుగతూనే ఉన్నారు. ఈ విషయంపై రాయపర్తి ఎస్?బీఐ బ్యాంకును వివరణ కోరగా 497 మంది ఖాతాదారులకు పరిహారం చెల్లించాల్సి ఉందని తెలిపింది. తమకు పరిహారం ఇచ్చి తీరాల్సిందేనని ఎస్‌బీఐని ఖాతాదారులు డిమాండ్ చేస్తున్నారు. బ్యాంక్ చుట్టూ తిరిగి తిరిగి విసిగిపోయామంటూ ఆక్షేపణ వ్యక్తం చేశారు. బ్యాంకులో చోరీ జరిగి 7 నెలలు కావస్తున్న ఇంత వరకు చిల్లి గవ్వ కూడా చెల్లించలేదని బాధితులు తీవ్రమైన ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. తాము తాకట్టుపెట్టిన బంగారంలో తులం(10 గ్రాముల)లో 2 గ్రాముల తరుగు తీసి పరిహారం ఇస్తామని, తులానికి రూ.90 వేలు మాత్రమే చెల్లిస్తామని బ్యాంక్ అధికారులు చెబుతున్నారని బాధితులు తెలిపారు. తాము మేకింగ్‌ఛార్జెస్ , కేడియంలాంటి తదతర అదనపు ఖర్చులను కలుపుకొని మొత్తం రూ.25 వేల నష్టం వాటిల్లుతుందని చెప్పారు. ఖరీఫ్ సీజన్ మొదలు కావడంతో పెట్టుబడి కోసం కనీసం చేతిలో డబ్బులు లేకుండా పోయాయని, బ్యాంక్ అధికారుల చుట్టూ పలుమార్లు తిరిగినా పట్టించుకోవడంలేదని ఖాతాదారులు ఆవేదన చెందుతున్నారు. వానాకాలం సమీపించడంతో పంటపొలాల్లో పనులు మొదలవుతున్నాయని తాము ఎలా తిరగాలని ప్రశ్నిస్తున్నారు. ఎలాగైనా తమకు న్యాయం చేయాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు. ముందస్తు సమాచారంతో బ్యాంకు వద్దకు చేరుకున్న పోలీసులు బాధితులకు నచ్చజెప్పి ధర్నాను విరమింప చేశారు.

## తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు

హైదరాబాద్: నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశించాయని వాతావరణ శాఖ వెల్లడించింది. అంచనా వేసిన సమయం కంటే ముందుగానే వచ్చినట్లు తెలిపింది. ఉత్తర తెలంగాణపై ద్రోణి ప్రభావం కొనసాగుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో సోమవారం నుంచి గురువారం వరకు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉమ్మడి ఆదిలాబాద్, వరంగల్, నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, ఇతర జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశాలున్నట్లుగా పేర్కొంది. ప్రస్తుతం మహబూబ్‌నగర్ వరకు నైరుతి రుతుపవనాలు విస్తరించాయి. మంగళవారం పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశముందని వివరించింది. ప్రస్తుతం ఉత్తర తెలంగాణ వరకు కొనసాగుతున్న ద్రోణి కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా విస్తారంగా వర్షాలున్నాయని పేర్కొంది. సోమవారం వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు భారీ వర్షాలు కురుసే అవకాశముందని ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. మిగతా జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కి.మీ వేగంతో, తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడ్తాయని వివరించింది. కాగా గురువారం ఉత్తర తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశముందని, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది.

## హైదరాబాద్‌లో భారీ వర్షం

హైదరాబాద్: నైరుతి రుతుపవనాల రాకతో రాష్ట్రంలో వాతావరణం ఉదయం నుంచి మేఘాలు కమ్మేశాయి. భాగ్యనగరంలో సాయంత్రం నుంచి అనేక చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసింది. చార్మినార్, చాంద్రాయణగుట్ట, కిషన్‌బాగ్, ఖైరతాబాద్, బషీర్‌బాగ్, హిమాయత్‌నగర్, నారాయణగూడ, నాంపల్లి, అబిడ్స్, కోఠి, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, యూసుఫ్‌గూడ, పంజాగుట్ట, అమీర్‌పేట, ఎస్ఆర్‌నగర్, సనత్‌నగర్, మియాపూర్, మదీనాగూడ, చందానగర్, లింగంపల్లి, కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, రాయదుర్గం వంటి ప్రాంతాల్లో వర్షం పడింది. ఉద్యోగాలు ముగించుకుని ఇళ్లకు వెళ్లే సమయంలో వర్షం పడటంతో నగరవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వర్షానికి పలు చోట్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. వాహనాల రాకపోకలు నెమ్మదిగా సాగుతున్నాయి. రాత్రి ఏడు గంటల వరకు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది

## జూన్ 2 నుంచి రెవెన్యూ..

హైదరాబాద్, మే 26 గతంలో రాష్ట్రంలో గ్రామ రెవెన్యూ అధికారి (వీఆర్వో), గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ (వీఆర్ఏ)లు ఉండేవారు. వీరు భూములకు సంబంధించిన క్షేత్రస్థాయి రికార్డులను నిర్వహించేవారు. అలాగే పలు ప్రభుత్వ పథకాల అమలులో కీలకంగా వ్యవహరించేవారు. అయితే.. ఆ వ్యవస్థను ప్రభుత్వం రద్దు చేసింది. ఆ సిబ్బందిని ఇతర శాఖలకు బదలాయించి బాధ్యతలు అప్పగించింది. ప్రస్తుత ప్రభుత్వం.. గతంలో వీఆర్ఏ, వీఆర్వోలుగా పనిచేసిన అనుభవం ఉన్న వారికి జీపీవోలుగా అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు దరఖాస్తులు స్వీకరించారు గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను రద్దు చేసే నాటికి.. వీఆర్వోలు, వీఆర్ఏలుగా పనిచేస్తూ ఉండేవారు. రెవెన్యూ వ్యవస్థ రద్దు చేయడంతో వారిని ఇతర శాఖలకు సర్దుబాటు చేశారు. వీరిలో. ఇంటర్ విద్యార్హతతో 5 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన వారు, డిగ్రీ విద్యార్హతతో నేరుగా జీపీవోల కోసం దరఖాస్తులు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అధికారులు.. కొందరిని రాత పరీక్షకు అర్హులుగా నిర్ధరించారు. పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి జూన్ 2నుంచి ఎంపిక చేసిన గ్రామాల్లో జీపీవోలుగా సేవలు అందించనున్నారు. రెవెన్యూ గ్రామానికి ఒకరి చొప్పున నియమించాల్సి ఉండగా.. పరీక్షలకు కొందరు మాత్రమే అర్హత సాధించారు. ఇందులో ఎంత మంది ఉత్తీర్ణత సాధిస్తారో వారిని నియమించి.. మిగిలిన వారి కోసం ప్రభుత్వ మరోసారి నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశాలున్నాయి. గ్రామస్థాయిలో అధికారులను నియమిస్తే.. పరిపాలన మెరుగుపడే అవకాశాలు ఉంటాయని భావించిన ప్రభుత్వం.. గ్రామ పాలన అధికారి వ్యవస్థను తెరపైకి తెచ్చింది. జీపీవోలతో గ్రామాల్లో రెవెన్యూ సమస్యల సత్వర పరిష్కారానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. భూమికి సంబంధించిన పట్టాలు, రికార్డుల నిర్వహణ, భూముల సరిహద్దుల వివాదాల పరిష్కరించేందుకు వీరు ఉన్న తాధికారులకు సహాయపడనున్నారు. భూ ఆక్రమణలతో పాటు అనధికార విక్రయాలపై చర్యలు తీసుకునేందుకు, ప్రభుత్వ భూముల రక్షణకు ఈ అధికారిక వ్యవస్థను పట్టాలు ఎక్కించడానికి రేవంత్ సర్కారు నిర్ణయం తీసుకుంది. జనవరిలోనే దరఖాస్తులు స్వీకరించామని.. రాత పరీక్ష నిర్వహించనున్నామని రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. మిగిలిన పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది.

## ముందు డబ్బులు ఎవరిస్తారు...

పెరగడంతో.. లబ్ధిదారులు పనులు ప్రారంభించేందుకు ముందుకు రావడం లేదు. ఇంటి నిర్మాణం మొదలుపెట్టాలంటే.. కొంత మొత్తంలో అయినా డబ్బు అవసరం. బేస్‌మెంట్ వరకు కట్టాలంటే కనీసం లక్షా యాభైవేల వరకు ఖర్చవుతుంది. బేస్‌మెంట్ వరకు నిర్మాణం పూర్తయ్యాకే లక్ష రూపాయల బిల్లు వస్తుంది. అయితే.. తొలుత లక్షన్నర పెట్టుబడి పెట్టి పనులు ప్రారంభించడం పేదలకు కష్టమవుతోంది. అప్పుచేసి చేసి నిర్మాణం ప్రారంభిద్దామనుకున్నా.. బిల్లులు వస్తాయో, రావోననే ఆందోళన చాలామందిలో ఉంది. ఆర్థికంగా కాస్త మెరుగ్గా ఉన్న లబ్ధిదారులు.. 600 చదరపు అడుగుల విస్తీర్ణంలోపు ఇంటి నిర్మాణానికి ఆసక్తి చూపడం లేదు. ఇంత చిన్న ఇల్లు కట్టుకుంటే ప్రయోజనం ఏంటనే అభిప్రాయంతో చాలామంది ఉన్నారు. పిల్లలకు, ఏదైనా ఫంక్షన్లు అయినా అసౌకర్యంగా ఉంటుందనే భావనలో ఉన్నారు. కానీ.. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 600 చదరపు అడుగులకు మించి ఇల్లు కట్టుకుంటే.. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారిగా పరిగణించరని అధికారులు చెబుతున్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు.. మంజూరు పత్రం తీసుకున్న 45 రోజుల్లోపు ఇంటికి అవసరమైన మెటీరియల్.. అంటే స్టీలు, సిమెంట్, ఇటుక, ఇసుక, కిటికీలు, తలుపులు సమకూర్చుకోవాలి. ఈ నిబంధన ఇబ్బందికరంగా ఉందని లబ్ధిదారులు చెబుతున్నారు. మార్క్ అవుట్ ఇచ్చాక.. 90 రోజుల్లోనే ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. ఇదీ సమస్యగానే ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో మంజూరు పత్రాలను కూడా వెనక్కి ఇచ్చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం ముచ్చర్ల గ్రామాన్ని తొలి విడత పైలెట్ గ్రామంగా ఎంపిక చేశారు. మొత్తం 94 మంది లబ్ధిదారులకు ఇళ్లను మంజూరు చేశారు. వీరిలో 56 మంది తమకు ఇల్లు వద్దంటూ మంజూరు పత్రాలు వెనక్కి ఇచ్చేశారు. నిర్మాణం ప్రారంభించేందుకు తమ వద్ద డబ్బులు లేని కారణంగానే మంజూరు పత్రాలను వెనక్కి ఇచ్చామని చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు పైలెట్ గ్రామాల్లో ఇదే పరిస్థితి ఉందని తెలుస్తోంది.

# పాక్ ఏకైక లక్ష్యం భారత్‌తో శత్రుత్వం

గుజరాత్:
ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్థాన్ ప్రతీకారదాడులకు ప్రయత్నించగా, భారత సైన్యం వాటిని తిప్పికొట్టినట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. దేశ విభజన తర్వాత ఏర్పడిన పాకిస్థాన్ భారత్‌తో శత్రుత్వమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆరోపించారు. గుజరాత్ పర్యటనలో భాగంగా దోహద్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని మోదీ పాకిస్థాన్‌పై విరుచుకుపడ్డారు. 'విభజన తర్వాత ఏర్పడిన పాకిస్థాన్ ఏకైక లక్ష్యం భారత్‌తో శత్రుత్వం. భారత్ అంటే ద్వేషంతో మన దేశానికి హాని కలిగించాలనే తపనే ఉంటుంది. కానీ, భారత్ లక్ష్యం పేదరికాన్ని నిర్మూలించటం. ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయటం. అభివృద్ధి చెందటం. దేశ సైన్యం బలంగా ఉన్నప్పుడే వికసిత్ భారత్ సాధ్యమవుతుంది. అప్పుడు మన ఆర్థికవ్యవస్థ బలంగా ఉంటుంది' అని ప్రధాని మోదీ అన్నారు. అంతేకాకుండా 2014లో ఇదే తేదీన ప్రధానిగా ప్రమాణస్వీకారం చేశారని గుర్తు చేసుకున్నారు. దోహద్‌లో దాదాపు రూ.24వేల కోట్ల విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. రైల్వే లోకోమోటివ్ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్‌తోపాటు 9వేల హార్స్‌పవర్ సామర్థ్యం కలిగిన దేశంలోనే తొలి లోకోమోటివ్ ఇంజిన్‌ను ప్రారంభించారు. రెండు రోజుల గుజరాత్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ దోహద్, భుజ్, గాంధీనగర్‌లో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. దాదాపు రూ.83వేల కోట్లతో చేపట్టే వేర్వేరు అభివృద్ధి పనులకు భూమిపూజ, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. అంతకు ముందు పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ రోడ్‌షో నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి గుజరాత్ పర్యటనకు వచ్చిన ప్రధానికి ఘనస్వాగతం లభించింది. వడోదర విమానాశ్రయం నుంచి కిలోమీటరు దూరంలో ఉన్న వైమానిక కేంద్రం వరకు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీపై స్థానికులు పూలవర్షం కురిపించారు. ప్రధాని మోదీ కాన్వాయ్ సాగుతుంటే ప్రజలు తివర్ణ పతాకాలను చేతబూని సైన్యానికి అనుకూలంగా నినాదాలు చేశారు. ప్రధాని రోడ్‌షోలో అంతర్జాతీయ విద్యార్థులతోపాటు ఆపరేషన్ సిందూర్ సందర్భంగా మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన కర్నల్ సోఫియా ఖురేషి తల్లిదండ్రులు, సోదరుడు మహ్మద్ సంజయ్ ఖురేషి, సోదరి స్యానా సున్‌సారా పాల్గొన్నారు.

# వన్ నేషన్-వన్ ఎలక్షన్' సాధ్యమే

తమిళనాడు: 'వన్ నేషన్- వన్ ఎలక్షన్' దేశానికి అవసరమైన మార్పు అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. భారత్?కు ఉన్న సామర్థ్యం రీత్యా వన్ నేషన్ -వన్ ఎలక్షన్ ఆచరణే సాధ్యమేనన్నారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక అంశంపై అవగాహన కల్పించేందుకు చెన్నైలోని తిరువాన్మియూర్‌లోని రామచంద్ర కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన సదస్సుకు పవన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కూటమి గెలవబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్డీఏ భాగస్వామిగా తమిళనాడు ఎన్నికల్లోనూ తన వంతు పాత్ర పోషిస్తానని చెప్పారు. ఈవీఎంలపై ఆరోపణలు అర్ధరహితమన్న పవన్ 2019లో అవే ఈవీఎంలతో వైఎస్సార్‌సీపీ గెలిచిందని గుర్తుచేశారు. తమిళనాట వన్ నేషన్-వన్ ఎలక్షన్ గురించి అబద్ధపు ప్రచారం సాగుతోందని ఒకప్పుడు కరుణానిధి జమిలి ఎన్నికలుంటే సూపర్ అన్నారని పవన్ కల్యాణ్ అన్నారు. ఆ విధానం ఇప్పుడు తప్పు ఎలా అవుతుందని తమిళనాడు సీఎం స్టాలిన్‌ను ప్రశ్నించారు. జమిలి వ్యతిరేకంపై తమిళనాడు సీఎం పునరాలోచన చేయాలని కోరారు. ఒకేసారి ఎన్నికలు జరగడం వల్ల ప్రాంతీయ పార్టీలకు, సమాఖ్య స్ఫూర్తికీ ఎలాంటి నష్టం జరగదని స్పష్టం చేశారు. ద్వంద్వ వైఖరితో తమిళ ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని కోరారు. తెలంగాణ మాజీ గవర్నర్, వన్ నేషన్- వన్ ఇండియా తమిళనాడు సమన్వయకర్త తమిళిసై సౌందరరాజన్ ఆధ్వర్యంలో ఈ సదస్సు జరిగింది. తమిళనాడును వదిలి 3 దశాబ్దాలు గడచినా తనను ఈ గడ్డ వదలడం లేదన్నారు. తనపై ఈ తమిళ నేల ప్రభావం చాలా ఎక్కువగా ఉందని తెలిపారు

. తిరుక్కురళ్, మార్షల్ ఆర్ట్స్‌తో పాటు సినిమా ప్రభావం తనపై ఎక్కువగా ఉండటానికి చెన్నైలో నివసించడమే కారణమని తెలిపారు. తిరువళ్లువర్ పుట్టిన భూమి, సిద్ధులు నడయాడిన నేల, మురుగన్ వెలసిన నేల, మహాకవి సుబ్రహ్మణ్య భారతి పుట్టిన భూమి అంటూ అభివర్ణించారు. వేలాది దేవాలయాలు కొలువైన పుణ్యభూమి అని ప్రస్తుతించారు.

## కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు

హైదరాబాద్: మాజీ మంత్రి, బీఆర్ఎస్‌కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు నోటీసులు జారీ చేశారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన ఫార్ములా ఈ- కేసులో ఈ నెల 28న విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే, నెలాఖరులో అమెరికా, యూకే పర్యటన షెడ్యూల్ ఇప్పటికే ఖరారైనందున తిరిగి వచ్చిన తరువాత హాజరవుతానని, చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు సహకరిస్తానని, ఫార్ములా ఈ కేసుపై ఏసీబీకి లిఖితపూర్వక సమాచారమిచ్చా కేటీఆర్ తెలిపారు. కాగా ఫార్ములా ఈ కేసులో గతంలో కేటీఆర్ సహా అప్పటి మున్సిపల్ శాఖ కార్యదర్శి ఆర్వింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి లను ఏసీబీ విచారించింది. మరో వైపు ఈడి సైతం ఈ వ్యవహారంలో దర్యాప్తు చేస్తోంది. రాజకీయ వేధింపుల్లో భాగంగానే నోటీసులు ఇచ్చారని, రాజకీయ కక్ష కోసం తహతహలాడుతున్నాడని కేటీఆర్ విమర్శించారు. 48 గంటల క్రితం ఈడీ ఛార్జిషీట్‌లో సీఎం రేవంత్ పేరు వచ్చిందని, 24 గంటల క్రితమే ప్రధాని మోదీ సహా బీజేపీ అగ్రనేతలను రేవంత్ కలిశారని అన్నారు. ఇవాళ తనకు ఏసీబీ నుంచి నోటీసులు వచ్చాయని, మనీలాండరింగ్‌లో రేవంత్ ప్రమేయంపై బీజేపీ నుంచి ఒక్క మాట కూడా లేదని, రేవంత్ నాయకుడిగా, పాలకుడిగా విఫలం అయ్యారని తెలిపారు. ఫార్ములా- ఈ రేసు కేసులో కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు ఇవ్వడంపై మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పందించారు. హరీశ్‌రావు ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతీకార రాజకీయాలు ఆయన అభద్రతా భావానికి స్పష్టమైన సంకేతాలని చెప్పుకొచ్చారు. కల్పిత కేసులు న్యాయస్థానాల్లో నిలవవని, ప్రజా ఆమోదాన్ని పొందవని ఆయన అభిప్రాయపడ్డారు. కేటీఆర్‌కు అండగా నిలుస్తామని, సత్యమే విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు, ప్రజాసమస్యల నుంచి దృష్టి మరల్చేందుకు కుట్రపూరితంగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కేటీఆర్‌కు నోటీసులు జారీచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానమని కవిత అన్నారు. రేవంత్ రెడ్డి కుటిల రాజకీయ క్రీడలో భాగంగానే ఏసీబీ నోటీసులు ఇచ్చినట్లు స్పష్టమవుతోందని ఆమె ఎక్స్ వేదికగా తెలిపారు. బీఆర్ఎస్ నాయకులకు వరుస నోటీసులు జారీ చేయడం వెనుక రాజకీయ దురుద్దేశం ఉన్నట్లు తేటతెల్లమైందన్నారు. ఎవరెన్ని ఇబ్బందులు పెట్టాలని ప్రయత్నించినా, తట్టుకొని నిలబడ్డ చరిత్ర కేసీఆర్ సైనికులదని కవిత వెల్లడించారు.

# మహిళా రక్షణ చట్టాలపై అవగాహన




మన ప్రజా ప్రతినిధి దినపత్రిక , చేర్యాల, జనగామ నియోజకవర్గం: చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్ కాలేజ్ చేర్యాల,అడ్వాన్స్ సప్లమెంటరీ రాయడానికి వచ్చిన విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవసరమైన మేరకుమాత్రమే సోషల్ మీడియా,ఉపయోగించాలి, చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు,గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు, నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది,సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి, షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య, మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ

# ప్రభుత్వ బడులు- నాణ్యమైన విద్యకు నిలయాలు




సదాశివపేట, మే 26, ( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ) :-ఎన్.శంకర్,మండల విద్యాధికారి,సదాశివపేట మండలం. సోమవారం రోజు సదాశివపేట మండలంలోని ఆత్మకూరు గ్రామంలో ముందస్తు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో నూతన విద్యార్థుల నమోదు కార్యక్రమం భాగంగా అంగన్‌వాడీ టీచర్స్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యుల, తల్లిదండ్రుల మరియు ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించడం జరిగిందని, తరువాత గ్రామంలో వీధి,వీధి తిరిగి నూతనంగా పాఠశాలకు వచ్చే విద్యార్థులను, ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తల్లిదండ్రులకు సూచించడం జరిగిందని,ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ్కోటయ్య, తాజుద్దీన్,గోపాల్, నరేందర్ రాజ్, సిఆర్పి మల్లేశం, పిటిఐ శంకర్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం




సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మే 26: గ్రామీణ ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలను విడుదల చేయాలని, పట్టణ పేదలకు ఉపాధి పని పెట్టాలని, ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం జరిగే ఈనెల 30న ఖమ్మం కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.సోమవారం కాకర్లపల్లి గ్రామ ఉపాధి హామీ కూలీల పని ప్రదేశాన్ని సందర్శించి వారితో జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ పని ప్రదేశంలో త్రాగునీరు, నీడ టెంట్, మెడికల్ కిట్, ఏంటి కనీస సౌకర్యాలు లేవన్నారు, పనిముట్లు ఇవ్వడం లేదన్నారు, కూలి డబ్బులు ఎప్పుడు వస్తాయో తెలియడం లేదు, పే స్లిప్పులు ఇవ్వడం లేదన్నారు, పేదల పొట్ట కొట్టే కేంద్ర ప్రభుత్వం నిర్ణయాల పైన తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బిజెపి ఎంపీలు,మంత్రులు మాట్లాడడం లేదు, కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నది, అధికారంలోకి రాగానే పట్టణ ప్రాంతాల్లో ఉపాధి పని పెడతాం, 150 పని రోజుల కల్పిస్తాం, 400 కూలి ఇస్తామని వాగ్దానాల గురించి మాట్లాడటం లేదన్నారు, తక్షణమే వీటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు, ఆధార్ కార్డుతో లింకు, ఆన్లైన్ పేమెంట్ చెల్లింపులు, కొలతలు ఆధారంగా వేతనాలు ఇచ్చే పద్ధతిని రద్దు చేయాలన్నారు, పని దినాలు 200 రోజులకు కూలి రూ. 600 పెంచాలన్నారు, ఫీల్డ్ అసిస్టెంట్లకు పెండింగ్ వేతనాలు ఇవ్వాలని వారిని పర్మినెంట్ చేసి జీతాలు పెంచాలన్నారు, వ్యవసాయ కూలీలందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు బతుకమ్మను వెంటనే అమలు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు బెజవాడ లక్ష్మీనారాయణ, జ్యోతి, వెంకట్ నారాయణ, నాగమణి, స్వరూప, రాధా, విజయ్ కుమారి, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి...
## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీ జ



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :ఖమ్మం ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన బి. సీతమ్మ, షేక్ రజియా సుల్తానా, ఎం.సావిత్రి తమకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు రెండవ లిస్ట్ లోకి వెళ్ళాయని పంచాయతీ కార్యదర్శి చెబుతున్నారని, తమకు ఇందిరమ్మ ఇళు మొదటి దశలోనే ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ కు రాస్తూ విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. సోమవారం మండలం కుంచుపర్తి గ్రామానికి చెందిన కర్ణి దుర్గ తాను పూరి గుడిసెలో ఉంటున్నానని, తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని



కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ విచారించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామానికి చెందిన పి. రాంబాబు గ్రామంలో ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన పనులలో స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, విచారణ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ బోనకల్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ లు తెలిపారు.తల్లాడ మండలం బాలప్పేట గ్రామానికి చెందిన జి. వీరయ్య తాను 2008 నుంచి బాలప్పేట గ్రామంలో ఉపాధి హామీ పథకం క్రింద సీనియర్ మేట్ గా పని చేస్తున్నానని, తనకు ఫీల్డ్ అసిస్టెంట్ గా ఉపాధి కల్పించాలని కొరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీరు లేక
## పొలాల వద్దకు వెళ్లి నీరు సేకరిస్తున్న తండావాసులు




మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 26 (సిరి న్యూస్):మెదక్ జిల్లా మాసాయిపేట్ మండల పరిధిలోని రామంతపూర్ తండాలో త్రాగునీరు లేక తాండ వాసులు పోలాల వద్దకు వెళ్లి త్రాగునీరు తెచ్చుకుంటున్నామన్నారు, గత వారం రోజుల నుండి తాండాలో నీటి ఎద్దడి ఏర్పడింది వారం నుండి పలుమార్లు అధికారులతో మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదన్నారు, నీళ్లు లేక ఆమడ దూరంలో ఉన్న పొలాల వద్దకు వెళ్లి రావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వృద్ధులకు, చిన్న పిల్లలకు నీళ్లు లేక నానా యాతన పడుతున్నామని తాండ వాసులు ఆవేదన వ్యక్తపరిచారు

# "గ్రీవెన్స్ డే" లో జిల్లా ఎస్పీకి తమ సమస్యలను తెలుపుకున్న భాదితులు




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంభాధితుల సమస్యల పట్ల విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కారించాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్‌లి గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఎస్పీ కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన భాదితులసమస్యలను అడిగి తెలుసుకున్నారు.భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు.జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులకు ఆదేశించారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఆరుగురికి (06) జైలు శిక్ష




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా : పన్నెండు (12) మందికి జరిమనాలి సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ జిల్లా ఎస్పీ, నరసింహ, ఐపీఎస్ ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలోని పలు ప్రాంతంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ పద్దెనిమిది మంది (18)లి పట్టుబడినట్లు ఎస్సై సాయిరాం తెలిపారు. పట్టుబడిన వారిని సోమవారం రోజు కోర్టులో హాజరు పరచగా సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి బి.వి.రమణ ఇద్దరికి రెండు రోజులు, మరో నలుగురికి ఒక్క రోజు జైలు శిక్షలి మరియు ఒక్కొక్కరికి రూ.2,000/- జరిమానాలి, అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన మిగతా పన్నెండు (12) మందికి కలిపి రూ.16,500/- జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడే వారికి చలానాలు విధించడంతో పాటు కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# విశ్రాంత విద్యాధికారి చెంచిరెడ్డి భార్య మృతి



సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మే 26 : విశ్రాంత మండల విద్యాధికారి పెన్షనర్ల సంఘ నాయకులు వనమారెడ్డి చెంచిరెడ్డి భార్య భారతి (75)సోమవారం ఉదయం మృతి చెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఆమె చికిత్స పొందుతూ చనిపోయారు.వీరికి గల ఇద్దరు సంతానంలో పెద్దబ్బాయి విజయభాస్కర్ అమెరికాలో ఉంటున్నారు. భారతి మృతి పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సంతాపం వ్యక్తం చేసారు.సంఘ నాయకులు బద్రుద్దీన్,రామిశెట్టిసుబ్బారావు, బోడేపూడి బాబు,ఏయస్.ప్రకాశరావు,డి.కృష్ణయ్య,అద్దంకి వెంకటరత్నం,చెలికాని సత్యనారాయణ,బూరుగు దాసు,పూర్ణచంద్రరావు,బజ్జూరి సత్యనారాయణ, తదితరులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

# సీఐటీయూతోనే ఎంఆర్ఎఫ్ కార్మికుల జీవితాల్లో మార్పు







సదాశివపేట మే 26 (మన ప్రజాప్రతినిధి దినపత్రిక ) :మరో చరిత్రాత్మక వేతన ఒప్పందం సీఐటీయూ తోనే సాధ్యం హక్కుల రక్షణ,ఉద్యోగ భద్రత కోసం సీఐటీయూ చుక్కగుర్తుపై ఓటెయ్యండి సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు ఎంఆర్ఎఫ్ పరిశ్రమ ముందు సీఐటీయూ ఎన్నికల గేట్ మీటింగ్ సభ సీఐటీయూ తోనే ఎంఆర్ఎఫ్ పరిశ్రమ కార్మికుల జీవితాల్లో మార్పు వస్తుందని, మరో చరిత్రాత్మక వేతన ఒప్పందం కూడా సీఐటీయూ సాధిస్తుందనీ సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. మే 28న ఎంఆర్ఎఫ్ పరిశ్రమలో జరగనున్న యూనియన్ గుర్తింపు ఎన్నికల సందర్భంగా ఈరోజు పరిశ్రమ వద్ద గేట్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా చుక్క రాములు మాట్లాడుతూ కార్మికుల హక్కుల రక్షణ, ఉద్యోగ భద్రత కోసం సీఐటీయూ చుక్కగుర్తుపై ఓటెయ్యండని పిలుపునిచ్చారు. పరిశ్రమలో ఇప్పటి వరకు వివిధ జెండాలు, అనేక రకాల వ్యక్తులు గెలిచినా కార్మికుల జీవితాలు ఇప్పటికీ ఎందుకు ఇలా ఉన్నాయో పరిశీలించుకోవాలన్నారు. మన పక్కనే ఉన్న పరిశ్రమల్లో సిఐటియుతో అనేక సౌకర్యాలు కార్మికులకు కల్పించామన్నారు. పరిశ్రమలో ఇప్పటి వరకు వివిధ జెండాలు, అనేక రకాల వ్యక్తులు గెలిచినా కార్మికుల జీవితాలు ఇప్పటికీ ఎందుకు ఇలా ఉన్నాయో పరిశీలించుకోవాలన్నారు. మన పక్కనే ఉన్న పరిశ్రమల్లో సిఐటియుతో అనేక సౌకర్యాలు కార్మికులకు కల్పించామన్నారు. ఈ ఎన్నికలు కార్మికుల జీవితాలను మార్చే ఎన్నికలని ఆలోచించి ఓటేయాలని కోరారు. కార్మికుల ఓట్లతో గెలిచిన నాయకులు కార్మికుల పక్షాన నిలబడకుండా యాజమాన్యం పక్షాన చేరి కార్మికులను మోసం చేశారని అన్నారు. సిఐటియు వస్తేనే యాజమాన్యం మెడలు వంచి కార్మికుల హక్కులు సౌకర్యాలు సాధించబడతాయని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే అనేక పరిశ్రమలలో కార్మికులకు మంచి వేతన ఉత్పందాలు చేసిన చరిత్ర సిఐటియు సంఘాన్ని అన్నారు. ఇతర కార్మిక సంఘాలు చెప్పే మాటలు ఎంఆర్ఎఫ్ కార్మికులు ఈసారి నమ్మే పరిస్థితి లేరు అని ఆయన అన్నారు ఈనెల 28న జరిగే ఎన్నికల్లో చుక్క గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి మల్లేశం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ఎంఆర్ఎఫ్ యూనియన్ నాయకులు నర్సింలు రాజు రమేష్ రెడ్డి, కృష్ణమూర్తి శ్రీనివాస్ శివకుమార్ బాగా రెడ్డి రేవనప్ప వెంకటేశం హాజీ పరశురాం మల్లేశం సిఐటి జిల్లా నాయకులు సాయిలు యాదగిరి మాణిక్యం జయరాజ్ తదితరులు పాల్గొన్నారు

# మురుగు నీటి సమస్య తీర్చాలంటూ జిల్లా కలెక్టర్ కి విజ్ఞప్తి

మనప్రజాప్రతినిధి//సిద్దిపేటజిల్లా:తేదీ 26 మే 2025 సోమవారం రోజు స్థానిక సిద్దిపేట పట్టణంలోని సిరిసిల్ల రోడ్డులో గల పశువుల సంత(అంగడి) ఎదురుగా ఉన్న బ్రిడ్జి కిందనుండి ప్రవహించే ఎర్ర చెరువు కాలువలో పట్టణ వ్యర్థాల మురుగునీరు కలిసి, ఆ పరిసర ప్రాంతాల్లో పంట భూములు పం టలు పండించడానికి వీల్లేకుండా కలుషితం చేస్తున్నాయని, ఆ మురుగు నీటి కాలువ కారణంగా మా జీవనాధారమైన వ్యవసాయాన్ని చేసుకోలేకపోతున్నామని తద్వారా తాము జీవనాధారం కోల్పోతున్నామని స్థానిక రైతులైన శ్రీహరి, పరశురాములు, లుక్క నగేష్, రాజు తదితరులు వచ్చి తమ సమస్యను సిద్దిపేట స్థానిక నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ డిసిసి లీగల్ సెల్ జనరల్ సెక్రెటరీ బైరి ప్రవీణ్ కుమార్ గారి దృష్టికి తీసుకురాగా వెను వెంటనే స్పందించి కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజావాణి కార్యక్రమానికి బాధితులు అందరిని తీసుకొనివెళ్లి వారి సమస్యను జిల్లా కలెక్టర్ గారికి విన్నవించి అదేవిధంగా సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ మరియు ఇరిగేషన్ శాఖ ఏ ఈ గారి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించి మురుగునీటి కాలువను నిర్మించి మరియు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వెంబడి వేయవలసిన దారిని వేసి స్థానిక రైతుల కష్టాలను తీర్చాలని అభ్యర్థించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో స్థానిక రైతులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు


-కాంగ్రెస్ నాయకులు బైరి ప్రవీణ్ కుమార్


BAIRI PRAVEEN KUMAR
ADVOCATE M.A., LL.B.,
DCC LEGAL CELL GENERAL SECRETARY, SIDDIPET
38th Ward Incharge

Date : 26-05-2025

శ్రీయుత గౌరవనీయులైన జిల్లా కలెక్టర్, సిద్దిపేట గారికి

విషయం: సిద్దిపేట పట్టణంలోని సిరిసిల్ల రోడ్లో గల పశువుల అంగడి ఎదురుగా ఉన్న బ్రిడ్జ్ సమీపంలో మురుగు నీటి కాలువను నిర్మించి సమస్యను పరిష్కరించవలసిందిగా విజ్ఞప్తి

ఆర్య,

మా మనవి ఏమనగా, పై విషయంలో పేర్కొన్న సమస్య కలిగి ఉన్న భూమి యజమానులమైన మేము, మా భూములలో గల ఎర్ర చెరువు కాలువలో మురుగునీరు ప్రవేశించి మా పంట పొలాలు సేద్యం చేసుకోలేనివిధంగా తయారై, మా జీవనాధారం లేకుండా ఇబ్బంది పడుతున్నాం. కావున ఇట్టి మురుగునీటి కాలువను పునరుద్ధరించి నీటిని మా పొలాల్లోకి వెళ్లకుండా చేయడం ద్వారా మా జీవనాధారాన్ని తిరిగి నిలపవలసిందిగా, మరియు ఇదే ప్రాంతంలో మున్సిపాలిటీ ద్వారా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించడం జరిగింది కానీ అట్టి డ్రైనేజీ మ్యాన్ హోల్స్ వెంట వేయవలసిన దారిని మున్సిపాలిటీ వారు వేయకుండా నిర్లక్ష్యంగా వదిలేయడం జరిగింది. కావున పై రెండు సమస్యలపై సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి మా సమస్యలను పరిష్కరించవలసిందిగా ప్రార్థన.

ఇట్లు

Copy To:
1. మున్సిపల్ కమిషనర్ సిద్దిపేట.
2. ఇరిగేషన్ ఏఈ, సిద్దిపేట.

3) B. Chandu
4) B. Bhaskar

# 1-2-119, Mochigally, SIDDIPET - 502 103. (T.G.)
Cell : 9346904008

# మహిళల లైంగిక వేధింపుల పై అంతర్గత ఫిర్యాదు కమిటీ ఏర్పాటు




మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 26 : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ నిర్దేశానుసారం మహిళ అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ జిల్లా మిషన్ సమన్వయకర్త సంతోషి, ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ షేక్ కరీం అధ్యక్షతన తహశీల్దార్ కార్యాలయం లో అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ఇంటర్నల్ కంప్లెయింట్ కమిటీ) ఏర్పాటు చేశారు. కమిటీ కార్యాచరణ గురించి సంతోషి వివరిస్తూ పని ప్రదేశాలలో మహిళల భద్రత లక్ష్యంగా, లైంగిక వేధింపుల ( నిరోధక, నివారణ, నిషేధం) పరిహారం చట్టం 2013 ప్రకారం కమిటీల ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఫిర్యాదుల కమిటీ లో పది మంది కన్నా తక్కువ పనిచేస్తున్న సంస్థల మహిళల నుంచి యజమాని లేదా అధికారి లైంగిక వేధింపులకు పాల్పడినా, ఇండ్లలో పని చేస్తున్న మహిళల పై లైంగిక వేధింపులు జరిగినా బాధితురాలి నుంచి కమిటీ ఫిర్యాదులను స్వీకరిస్తుందని, లైంగిక వేధింపులకు గురవుతున్నట్లు అనిపిస్తే సంఘటన జరిగిన మూడు నెలల లోపు కమిటీకి ఫిర్యాదు చేయాలని వివరించారు. లైంగిక వేధింపులకు గురి అవుతున్న మహిళలు మండల స్థాయి అంతర్గత ఫిర్యాదుల కమిటీ కు ఫిర్యాదు చేయాలని, ఇక్కడ న్యాయం జరగలేదు అనిపిస్తే జిల్లా కార్యాలయం లో గల లోకల్ కంప్లెయింట్ కమిటీ లో లిఖిత పూర్వకంగా, లేదా ఫోన్ నెంబరు 181, పై సంప్రదించ వచ్చని తెలిపారు. తహశీల్దార్ షేక్ కరీం మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ సెక్టార్ లలో విధులు నిర్వహిస్తున్న మహిళల భద్రత కోసం పై అధికారుల ఆదేశానుసారం కమిటీ ఏర్పాటు చేశామని తెలిపారు. కమిటీకి స్థానిక తహశీల్దార్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని, కమిటీలో స్థానిక ఎంపిడిఓ ఆనంద్, వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణ, ఐకేపీ ఏపీఎం అశోక్, మండల వెటర్నరీ వైద్యుడు సుధాకర్ లు ఉన్నారని తెలిపారు. పని చేస్తున్న మహిళలు లైంగిక వేధింపులకు గురి అయినట్లు అనిపిస్తే నిర్భయంగా కమిటీకి ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. తమ వద్ద పరిష్కారం లభించనప్పుడు ఫిర్యాదును జిల్లా కమిటీకి బదిలీ చేస్తామని అన్నారు

# విశ్వకర్మ యోజన పథకం లోన్లు



మనప్రజా ప్రతినిధి/మానకొండూర్ తేదీ 26 మే :–బ్యాంకులు అర్హులైన వారికి ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం లోన్లు ఇవ్వాలి – బిజెపి మండల వైస్ ప్రెసిడెంట్ చిమ్మన్న గొట్టు శ్రీనివాస్ ఇల్లంతకుంట మండలం లోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ అర్హులైన వారికి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం లోన్లు ఇవ్వడం లేదని బిజెపి మండల వైస్ ప్రెసిడెంట్ చిమ్మనగొట్టు శ్రీనివాస్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాన్ని బ్యాంకులు అమలు చేస్తలేవు అన్నారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ పైన జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ పథకం అమలు అయ్యేటట్లు చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన విద్యనందిస్తాము




నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక )పీఎంశ్రీ జిల్లాపరిషత్ఉన్నత పాఠశాల నేరేడుచర్లనందు బడిబాటకార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అధ్యక్షతన పాఠశాల ఏఏపిసి చైర్మన్ ఇంజమూరి శ్రావణి ముఖ్యఅతిథిగా హాజరుకాగా తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు మభావన సంఘాలప్రతినిధులు,అంగన్వాడి టీచర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ పాఠశాలలో సుశిక్షులు అంకితభావంకలిగిన ఉపాధ్యాయబృందం నాణ్యమైనవిద్య అందిస్తున్నారని,డిజిటల్ తరగతులబోధన మరియు క్రమశిక్షణ విలువలతోకూడినవిద్య విద్యార్థులకు అందుతుందని,కంప్యూటర్ విద్యసైతం తిరిగి ఈవిద్యాసంవత్సరంనుంచి మొదలవుతుందని అన్నిసదుపాయాలు ఉచితంగాఅందుతాయని విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అవసరమైన అన్నికార్యక్రమాలు ప్రభుత్వప్రతిష్ఠాత్మక కార్యక్రమం పీఎంశ్రీ స్కీమ్ ద్వారా పాఠశాలలో అందిస్తున్నామని పదవతరగతిఫలితాల్లో "శతశాతం" ఉత్తీర్ణతతోపాటు ఉత్తమఫలితాలు సాధిస్తున్న "మనఊరిబడి మనందరిబడి" జడ్.పి.హెచ్.ఎస్ నేరేడుచర్లనందు విద్యార్థుల నమోదు గణనీయంగా పెంచేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలనికోరడం జరిగింది. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఇంజమూరి ఉపేంద్ర, జయమ్మ సమభావన సంఘాలనుండి కాలం నాగమణి ఇంజమూరి రోజా టి నాగలక్ష్మి వై కళ్యాణి పట్టణ ఆర్పీ ఇంజమూరి సరిత నాగమణి ఉపాధ్యాయులు ఎం యాదగిరి ఎం బాలు ఎస్.కె లాల్ సాహెబ్ సరస్వతి వెంకటేశ్వర్లు ఉపేందర్ సంజన మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఈ నెల 31 న ఛలో వరంగల్

**పద్మశ్రీ అవార్డు తీసుకొని డిల్లీ నుండి వరంగల్ కు విచ్చేయుచున్న మంద కృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలకడానికి తరలి రావాలి రుద్రపోగు సురేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు హనుమకొండ జిల్లా ఇన్చార్జి**



మన ప్రజా ప్రతినిధి /ఉమ్మడి వరంగల్ :భారత అత్యున్నత పౌర పురస్కారమైన పద్మశ్రీ పురస్కారాన్ని భారత రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకొని ఈనెల 31న వరంగల్ నగరానికి ఢిల్లీ నుండి విచ్చేయుచున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగకి ఘన స్వాగతం పలకడానికి ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల శ్రేణులు జాతీయ స్థాయిలో పెద్ద ఎత్తున ఉదయం 10 గంటలకు వరంగల్ రైల్వే స్టేషన్ కు తరలి రావాలని ఎమ్మార్పీఎస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ అన్నారు. సోమవారం హసన్ పర్తి మండల కేంద్రములో యం యస్ పి జిల్లా ఉపాధ్యక్షులు రాజారపు బిక్షపతి మాదిగ అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా రుద్రపోగు సురేష్ మాదిగ హాజరై మాట్లాడుతూ హనుమకొండ లోని కాళోజి కళా క్షేత్రంలో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల జాతీయ కార్య వర్గ సదస్సు జరుగుతుందని తెలిపారు. హసన్ పర్తి మండలం లోని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ సంఘాల నాయకులు కవులు కళాకారులు విద్యార్థులు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో యం యస్ పి జాతీయ నాయకులు ఆరెపల్లి పవన్ మాదిగ యం యస్ పి రాష్ట్ర నాయకులు మంద రాజు మాదిగ, ఏమ్మార్పిస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జన్ను దినేష్ మాదిగ యం యస్ పి జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ ,ఏమ్మార్పిస్ మాజీ మండల అధ్యక్షులు రేణుకుంట్ల దుర్గాప్రసాద్ మాదిగ, యం యస్ పి మండల ప్రధాన కార్యదర్శి నమిండ్ల సూర్య మాదిగ, యం జె ఎఫ్ మాదిగ జర్నలిస్టుల ఫోరం మండల అధ్యక్షులు సందెల రాజు మాదిగ, యం ఈ యాఫ్ మాదిగ ఎంప్లాయ్ ఫెడరేషన్ మండల అధ్యక్షు జన్ను లక్ష్మణ్ మాదిగ, వి హెచ్ పి ఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి బోడ బాబు మాదిగ ఎం ఎస్ పి నాయకులు నందిపాక మొగిలి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టు చేసిన ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఖమ్మం ఆంధ్రాలో ముగ్గురు సైబర్ నేరస్తులను ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 1.62 కోట్ల రూపాయలు మోసం చేసిన కేసులో ముగ్గురు వ్యక్తులను ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు ఆంధ్రాలోని విజయవాడలో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునీల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాలోని బోనకల్ మండలానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ కి ఫోన్ చేసి ఆన్లైన్ లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ మరియు ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 1.62 కోట్ల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో, కొంత డబ్బు అకౌంటికి వెళ్ళిన షేక్ సుభాని, వయసు 38 సంవత్సరాలు అరెస్టు చేసి విచారించగా తను మరియు ఇంకో ఇద్దరు దాసరి సునీల్ కుమార్ వయస్సు 37 సంవత్సరాలు అతనితో మరియు సుదలగుంట్ల సాయిక్రిష్ణ వయసు 30 సంవత్సరాలు. అతనితో కలిసి నేరం చేసినట్లు ఒప్పుకున్నాడు. అట్టి ముగ్గురిని ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడలో అరెస్ట్ చేసినట్లు, ముగ్గురు నిందుతులను ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైం . సిహెచ్ ఆర్ వి . ఫణిందర్ ని, ఇన్స్పెక్టర్ యాసీన్ అలీ ని, ఎస్సై లు రంజిత్ కుమార్, విజయ్ కుమార్ మరియు సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సి.పి అభినందించారు.

మన ప్రజాప్రతినిధి దినపత్రిక



# వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలసీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సమీక్ష ఆసుపత్రి నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన సీఎస్, ఆర్ అండ్ బీ స్పెషల్ సి ఎస్**





మన ప్రజా ప్రతినిధి /ఉమ్మడి వరంగల్ :ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణారావు అన్నారు. సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు,ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలసీ కలెక్టర్లు, ఉన్నతాధికారులతోఆస్పత్రి ప్రాంగణం లోని సమావేశపు హాలులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతి పై సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ ప్రజల వైద్య అవసరాల కోసం నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వేగవంతంగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని అన్నారు. దేశంలోనే అత్యధిక నిధులతో మెరుగైన వైద్య సేవలు, ఆధునిక సదుపాయాలతో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి పనులను నిర్దేశిత గడువు నాటికి పూర్తి చేయాలన్నారు. ఉత్తర తెలంగాణకు తలమానికంగా జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని పేర్కొన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలన్నారు. వరంగల్ లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఐకానిక్ హాస్పిటల్ అని పేర్కొన్నారు. అనంతరం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రి భవన నిర్మాణానికి సంబంధించి ఇప్పటి వరకు పూర్తయిన పనుల గురించి అధికారులు సీఎస్ కు వివరించారు. ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి మ్యాప్ లను పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తి చేసిన పనులను అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు వివరించారు. అంతకు ముందు హైదరాబాద్ నుండి వరంగల్ ఎన్ఐటి అతిథి గృహానికి చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన రామ కృష్ణారావుకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్, హనుమకొండ,జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద,ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. ఈ సమీక్షలో వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ హెల్త్ నరేంద్ర కుమార్, ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి, ఎస్ ఈ నాగేంద్ర,ఎల్ అండ్ టి ఏరియా మేనేజర్ సెంకట్ రెడ్డి, కె ఎం సి ప్రిన్సిపాల్ రాంకుమార్ రెడ్డి, ఎం జి ఎం సూపరింటెండెంట్ కిషోర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్ వరంగల్ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్ హరి కుమార్ అందెం కి డాక్టరేట్



మన ప్రజా ప్రతినిధి /ఉమ్మడి వరంగల్ :వరంగల్ లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్‌డబ్ల్యూ) లో మెకానికల్ ఇంజినీరింగ్ (యం ఈ) విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న హరి కుమార్ అందెం కు హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వ విద్యాలయం (ఓయూ) పరీక్షల నియంత్రణ అధికారి పీహెచ్‌డీ డిగ్రీని ప్రదానం చేసినారు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. సోమవారం విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో, కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎ. హరి కుమార్ "డెవలప్మెంట్ ఆఫ్ అల్యూమినియం కాంపోజిట్ ఫోమ్ అభివృద్ధి అనలిటికల్ , న్యూమరికల్ అండ్ ఎక్సపెరిమెంటల్ క్యారెక్టరయిజేషన్" అనే సాంకేతిక అంశం పై థీసిస్ ను ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల విభాగానికి కి సమర్పించినారు. ఆయన హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వ విద్యాలయం లోని యం ఈ డి సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ పి. రమేష్ బాబు పర్య వేక్షణలో తన పరిశోధనను విజయ వంతంగా కొనసాగించారు అని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.తన పరిశోధనలో అల్యూమినియం కాంపోజిట్ ఫోమ్‌ల తయారు చేయడానికి మరియు వాటి యొక్క వివిధ ప్రాపర్టీస్ ను వర్గీకరించడానికి హరి కుమార్ పూర్తి క్రమబద్ధమైన సాంకేతికతను అభివృద్ధి చేశారు. ఇది ప్యాకేజింగ్, ఆటోమోటివ్, ఏరోస్పేస్ పరిశ్రమలో విస్తృత ఇంజనీరింగ్ అనువర్తనాలను కలిగి ఉన్నాయి ఆయన నిర్ధారించారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి. కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి అండ్ ఫార్మర్ హుస్నాబాద్ యం యల్ ఏ, కిట్స్ వరంగల్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక రెడ్డి, సంయుక్తంగా ప్రస్తుత పరిశ్రమ అవసరాలకు మరింత వర్తించే వాస్తవ ప్రపంచ సమస్యలకి అవసరమైన పరిశోధనలు చేసినందుకు ఎ. హరి కుమార్ నీ శుభాకాంక్షలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో కిట్స్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యం కోమల్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొ. పి. రమేష్ రెడ్డి, యం ఈ విభాగపు హెడ్, ప్రొఫెసర్ శ్రీకాంత్ పబ్బ, సెంటర్ ఫర్ ఐస్మోర్ అర్ ఈ–హెడ్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగపు ప్రొఫెసర్ కె. రాజ నరేందర్ రెడ్డి, యం ఈ విభాగపు ప్రొఫెసర్. కె. శ్రీధర్, వివిధ విభాగాల డీన్ లు అండ్ విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది మరియు కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ %డ% పి. ఆర్. ఓ, డాక్టర్ డి. ప్రభాకరాచారి ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి పిహెచ్‌డి నీ పొందడం పట్ల హరి కుమార్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచుకున్నారు.

# ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్




మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక కొత్తగూడెం జిల్లా :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం టేకులపల్లి పోలీస్ స్టేషన్ ను సోమవారం రోజు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ టేకులపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్ లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితుల సమస్యలను అడిగి తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి వెంటనే విచారణ చేపట్టి పరిష్కరించే విధంగా కృషి చేయాలని అక్కడ ఉన్న అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లి సీఐ సురేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు



# బడిబాట కార్యక్రమం చేపట్టాలి



నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ) పెంచికల్ దిన్న జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు మరియు ఎంపీపీ ఎస్ పెంచికల్ దిన్నె ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు గ్రామంలోని సమభావన సంఘాలు, అంగన్వాడి టీచర్లతో సమావేశం నిర్వహించడమైనది. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య, డిజిటల్ బోధన, క్రమశిక్షణ, ఉచిత పుస్తకాలు, కంప్యూటర్ విద్య ఇలాంటి ఆధునిక పద్ధతుల ద్వారా బోధన జరుగుతున్నందున మరియు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నందున పాఠశాలల్లో అడ్మిషన్లు పెంచాలని కోరడం జరిగింది. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలో నర్సరీ నుండి తరగతులు ప్రారంభమవుతున్నందున గ్రామంలోని బడిఈడు వయస్సు గల పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు అలివేలు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గోపయ్య, సైదులు,లింగయ్య,అలివేలు ఎల్లయ్య, నాగజ్యోతి, సిఆర్పిలు శ్రీనివాస్ రెడ్డి, ప్రవీణ్ మరియు గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# సరస్వతి పుష్కరాలకు హాజరైన వజ్రేష్ యాదవ్



మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జిల్లా :బృహస్పతి మిథున రాశిలో ప్రవేశించగా అంగరంగ వైభవంగా సరస్వతి పుష్కరాలు ప్రారంభమయ్యాయికాళేశ్వరం పుణ్యక్షేత్రంలోని త్రివేణిసంగమంలో సరస్వతి పుష్కరాలు సోమవారం 12వ రోజుకు చేరుకున్నాయి. టీపీసీసీఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ,నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో కలిసి సరస్వతిఘాట్ లో పుష్కర స్నానమాచరించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ని,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని,దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ నీ కలవడం జరిగింది.కాగా,తమ హయాంలో తొలిసారి వచ్చిన పుష్కరాలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ,రాష్ట్ర మంత్రులు కోండా సురేఖ ,దుద్దిల్ల శ్రీధర్ బాబు ,అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేసినారు అని అన్నారు.ఎక్కడా భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని వసతులు కల్పించినారు.ఏర్పాట్లు బ్రహ్మాండంగా ఉన్నాయంటూ తెలంగాణ కాంగ్రెస్ సర్కారును భక్తులు



కొనియాడారు.తోటకూర వజ్రేష్ యాదవ్ గారితో పాటు మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ ,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్ ,మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి ,గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిపేట్ శ్రీనివాస్ ,శామీర్ పేట్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు యాష్కి శంకర్ గౌడ్ ,దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ముప్పా రామ రావు ,ఘాట్కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిడ్ల ముత్యాలుయాదవ్ ,పలువురు మాజీ ప్రజాప్రతినిధులు,తదితర నాయకులు ఉన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కాప్రా : మల్లాపూర్ డివిజన్ పరిధిలో ఓల్డ్ మల్లాపూర్, బీసీ ఏరియా లో 51 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు మరియు 12 లక్షల రూపాయలతో నాచారం, బాబానగర్ కాలనీలోని రజక శ్మశాన వాటికలో



బర్నింగ్ ఫ్లాట్ ఫార్మ్, స్నానపు గదుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మరెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి,ఈ శంకుస్థాపన కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజినీరింగ్ డిఈ రూపా, ఏఈ శ్రవంతి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాయి జెన్ శేఖర్, ఓల్డ్ మల్లాపూర్ వాసులు, నాచారం రజక సంఘం సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎన్.బి.ఎం.ఐ నాయకులు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ ;తెలంగాణ స్టేట్ లీగల్ అడ్వైజర్ రవి రాజ్ రాథోడ్, మురళి నాయక్ విస్లావత్ సక్రియ ద్వితీయ పుత్రుడు రాజేష్ నాయక్, మీనాక్షితో వివాహ బంధంలో కలిశారు. ఈ శుభవివాహ మహోత్సవం ఆనందోత్సాహాలతో నిండిన వాతావరణంలో కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, ప్రముఖుల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నేషనల్ బంజారా మిషన్ ఇండియా తెలంగాణ స్టేట్ లీగల్ అడ్వైజర్ రవి రాజ్ రాథోడ్, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు కే మురళి నాయక్, జరుపల హరి, కే అక్షయ్, కే అజయ్, గోపాల్ నాయక్, సీతారాం నాయక్ తదితరులు హాజరై నూతన వధూవరులనుఆశీర్వదించారు. సాంప్రదాయాలకు అనుగుణంగా జరిగిన ఈ వేడుక అందరినీ ఆకట్టుకుంది. బంధువులు, అతిధులు వధూవరులను ఆశీర్వదిస్తూ మధురమైన క్షణాలను ఆస్వాదించారు. వివాహ వేడుక అనంతరం భోజన కార్యక్రమం ఏర్పాటు పాల్గొనడం జరిగింది.

## ప్రమాదవశాత్తు వడ్ల కుప్ప డి కొని వ్యక్తి మృతి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మే 26: తూప్రాన్ మండల్ కొనాయిపల్లి గ్రామానికి చెందిన ధర్పల్లి కుమార్ ( 54, )తన అత్తమామలను చూడడానికి తన బైకుపై అనంతసాగర్ గ్రామానికి వచ్చి అదే రోజు రాత్రి ఎనిమిది గంటల సమయంలో తన ఇంటికి తిరిగి వెళుతుండగా మార్గమధ్యలో ఉల్లి తిమ్మాయపల్లి,కమాను వద్దకు రాగానే తన బైకును అతివేగంగా,అజాగ్రత్తగా నడిపి రోడ్డుపై ఉన్న వడ్లకుప్ప ఎక్కించి కిందపడగ అతనికి ముక్కు,పైన, కుడి ప్రక్క బొక్కలకు గాయాలు కాగా చికిత్స నిమిత్తము ఉస్మానియా ఆసుపత్రిలో తరలించగా,చికిత్స పొందుతుండగా నేడు మరణించినాడు, ఇట్టి విషయంలో అతని భార్య ధర్పల్లి స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు,

# శవాలను చూసి రాజ్యం భయడడం సిగ్గుచేటు

మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్ ;స్పష్టం చేసిన జవహర్ నగర్ లోని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నేతలు.మావోయిస్టు మృతదేహాలను వెంటనే కుటుంబ సభ్యులకు లేదా బందువులకు అప్పజెప్పాలని డిమాండ్. ఆదివాసి సంఘీభావ హక్కుల వేధిక పిలుపుమేరకు జరిగిన నిరసన కార్యక్రమం. మే-21 న జరిగిన నారాయణపూర్ ఎన్ కౌంటర్లో చనిపోయిన మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు తో పాటు మరికొందరి మృతదేహాల పట్ల కేంద్ర, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాల బీజేపీ ప్రభుత్వ పాలకులు అనుసరిస్తున్న అమానవీయ, అప్రజాస్వామిక వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ జవహర్ నగర్ లోని వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు సోమవారం రోజు ఆదివాసి సంఘీభావ హక్కుల వేధిక ఇచ్చిన పిలుపులో బాగంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టాయి. పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత ఆధ్యక్షతన మేడ్చల్, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్, బాలాజీనగర్ పరిధిలో గల డాక్టర్ బాబాసాహేబ్ అంబేద్కర్, బాబుజగ్జీవన్ రావు విగ్రహాల ముందు జరిగిన నిరసన కార్యక్రమంలో ప్రజా కవి, రచయిత, కళాకారుడు ఎస్.కె.మీరా, సిపిఐ దర్శనం య్యాదగిరి, సిపిఎం శివన్నారాయణ, బీఎస్పీ బిర్రు యాకస్వామి, గుగ్గిల్ల సుప్రియరెడ్డి, చైతన్య మహిళా సంఘం అల్లూరి సావిత్రి, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ఎం.డి.పాషామియా, బహుజన సత్త పార్టీ బండకింది సింగరయ్య గౌడ్, సిపిఐ మహిళా, ఏ.ఐ.టి.యు.సి. కె.బేబక్క, డి.మల్లిక, డి.నగేష్, ఎం.రాములు మరియు ఇఫ్టూ షేక్ షావలి తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు. ఈసందర్భంగా ఈ నెల 21 తారీఖున జరిగిన ఛత్తీస్ ఘడ్ రాష్ట్రం నారాయణపూర్ ఎన్ కౌంటర్ లోని మృతదేహాలను సంభందిత బందుమిత్రులకు అప్పగించడంలో కేంద్రం లోని బీజేపి, చత్తీస్ ఘడ్, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల ప్రభుత్వాల నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఎండగట్టారు. ఈ రోజుకి కూడా ఛత్తీస్ గడ్ పోలీస్ మావోయిస్టు పార్థివ దేహాలను అప్పజెప్పడంలో జరుగుతున్న జాప్యం వెనుక శవాలను చూసి రాజ్యం భయపడడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ విషయంలో ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు చాలా దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాయని మండపడ్డారు. శవాల పట్ల అనుసరిస్తున్న కనీస మర్యాదను, బాధ్యతను కూడా పాటించక పోవటాన్ని తీవ్రంగా దుయ్యబట్టారు. గత ఐదు రోజులుగా శవాల కోసం బంధుమిత్రులు హాస్పిటల్ వద్ద పడిగాపులు పడుతున్నారని గుర్తుచేశారు. మృత దేహాలను తీసుకెళ్ళడానికి వచ్చిన అంబులెన్స్ డ్రైవర్లను బెదిరింపులకు పాల్పడడమే గాక, వారి లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించడం భారత రాజ్యాంగ స్ఫూర్తికే మాయనిమచ్చ అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను కూడ అక్కడి చత్తీస్ ఘడ్ పోలీసులు పట్టించుకోకుండా పోవడాన్ని ఆవేదన చెందారు. వారి పార్థివ దేహాలను అప్పుడు, ఇప్పుడు, మరి కాసేపట్లో ఇస్తాం అని కాలయాపన చేయడం మానవత్వాన్నే మంట కలపడం అని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. శవాలను అప్పగిస్తే, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో



శాంతి భద్రత సమస్యగా మారుతుందని, కాబట్టి సంబందిత బందుమిత్రులు అంత్యక్రియలు అక్కడే చేసుకోవాలని బెదించడాన్ని రాజ్య పోలీసు, భద్రతా దళాల డొల్లతనం ఏమిటో స్పష్టంగా అర్థం అయ్యిందని ఎద్దేవ చేశారు. మార్చురీలో శవాలు కుళ్ళిపోతున్నాయని, వాటికి సరైన భద్రతను, జాగ్రత్తలు తీసుకోక పోవడం మూలన అవి పూర్తిగా కుళ్ళిపోయే పరిస్థితికి నెట్టివేశారని అన్నారు. తమకు శవాలను అప్పగించండి, హైకోర్టు ఆర్డర్ కూడా ఉందని శ్రీకాకుళం ఎస్పీని అడిగితే, ఆయన హైకోర్టు ఉత్తర్వులను చెత్త కాగితం లాగా పక్కన పడవేశారని బాదిత బందుమిత్రులు ఆరోపిస్తున్న క్రమంలో ఎస్పీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రదాని నరేంద్రమోదీ, అమిత్ షా ప్రభుత్వం తమ మనువాద సిద్దాంతిన్ని అమలు చేసే క్రమంలో భిన్న అభిప్రాయాలు, రాజకీయ విశ్వాసాలతో ఉన్న వారి పట్ల ఇంత అమానవీయంగా వ్యవహరించడం పౌర ప్రజాస్వామిక హక్కులకే భంగకరమని మండిపడ్డారు. ఇప్పటికైన మించి పోయినది ఏంలేదు వెంటనే ఆపరేషన్ కగార్ ఎత్తివేసి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని, శవాలను వెంటనే సంబందిత బందువులకు అప్పజెప్పాలని డిమాండ్ చేస్తూ నినదించారు. నిరసన కార్యక్రమం అనంతరం వారం రోజుల కిందట తీవ్ర మోకాలి నొప్పితో బాదపడుతూ, ఆపరేషన్ చేయించుకున్న జవహర్ నగర్ ప్రజా హక్కుల పరిరక్షణ కమిటీ వైస్ చైర్మన్, కార్మిక మహిళా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షురాలు షేక్ మస్తాన్ బీని బీఎస్పీ బిర్రు యాకస్వామి, గుగ్గిల్ల సుప్రియరెడ్డి, చైతన్య మహిళా సంఘం అల్లూరి సావిత్రి, పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత, ఇఫ్టూ షేక్ షావలి, జర్నలిస్ట్ కొన్నె వేణు తదితరులు పరామర్శిస్తూ మస్తాన్ బీ ఆరోగ్యంగా వెంటనే కోలుకోని, తిరిగి ప్రజా ఉద్యమలలో చురుగ్గా పాల్గొనాలని ఈసందర్భంగా ఆకాంక్షించారు.


## శ్రీ బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవానికి హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంఠారెడ్డి తిరుపతి



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట, మే 26:మెదక్ జిల్లా హావేలి ఘనపూర్ మండలం వాడి గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుగుతున్న శ్రీశ్రీశ్రీ బీరప్ప జాతరలో భాగంగా సోమవారం శ్రీశ్రీశ్రీ బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవానికి హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి.ఈ సందర్భంగా కురుమ సంఘం పెద్దలు శాలువ తో సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ బీరప్ప స్వామి వారి కల్యాణానికి వచ్చి ఆశీర్వాదం తీసుకొవడం చాలా సంతోషంగా ఉందనీ.రెండు మూడు రోజుల నుండి వర్షాలు పడుతున్న పండగను ఇంత ఘనంగా నిర్వహిస్తున్న కురుమ సంఘం సోదరులకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు,గ్రామ పెద్దలు ,నాయకులు,కార్యకర్తలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కొమురవెల్లి లో సీడ్స్ ఫర్టిలైజర్ షాపులు తనిఖీలు






మన ప్రజాప్రతినిధి దినపత్రిక, చేర్యాల, జనగామ నియోజకవర్గం :కొమురవెల్లి మండల కేంద్రంలో ఉన్న సీడ్స్ ఫర్టిలైజర్ షాప్ లో తనిఖీలు నిర్వహించిన కొమురవెల్లి ఎస్ఐ రాజు, మండల వ్యవసాయ అధికారి వెంకట్రావమ్మా,నకిలీ విత్తనాలు నకిలీ పురుగుల మందులతో రైతులను మోసం చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం,రైతులు ఎరువుల మందులు విత్తనాలు కొనేటప్పుడు తప్పకుండా షాపు నుండి బిల్లు రసీదు తీసుకోవాలి కుళ్ల విత్తనాలు, విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దు,ఈ సందర్భంగా ఇరువురు అధికారులు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ అనురాధ, ఆదేశానుసారం సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపులలో తనిఖీల నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్, తదితర రికార్డ్స్ తనిఖీ చేసి షాప్ లో ఉన్నా సీడ్స్ మరియు ఫర్టిలైజర్ పరిశీలించారు. నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరియు తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందని, రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని, రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. మరియు ఏ షాపులో కొన్న తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో విడి విత్తనాలు, ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులో విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు. లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కు సమాచారం అందించాలని సూచించారు.తనిఖీలలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి సెంటర్లో కాంటాలలో మోసం

మన ప్రజా ప్రతినిధి దినపత్రిక , చేర్యాల, జనగామ నియోజకవర్గం : మరిముస్త్యాల ఐ కే పి సెంటర్లో గోలమాల్సిద్దిపేట జిల్లా, కొమరవెల్లి మండలం, మరి ముస్త్యాల గ్రామంలోని ఐకెపి సెంటర్లో కాంటాలలో మోసం జరగడం గమనించిన రైతులు, అసలు'నలభైఒక ' కిలో ల బస్తా ధాన్యం కాంటా వెయ్యాలి కానీ ధాన్యం ఎక్కువగా కాంటా వేస్తున్నారని గమనించిన ఒక రైతుకు అనుమానం రాగా వేరే కాంట తెచ్చి తూకం వేస్తే ఆ బస్తా 'నలభై రెండు' కిలోలు చూపించింది. అంటే ఒక బస్తాకు కిలో నుండి కిలోన్నర వడ్లు నష్టపోతున్నామని గ్రహించి అధికారులను నిలదీయాగా కాంటాలలో కొంచెం సమస్య ఉందని ఆ కాంటాలను









హుస్నాబాద్ కార్యాలయానికి తరలించామని వేరే కాంటాలను తెచ్చి తూకం వేస్తామని చెప్పారన్నారు కానీ మాకు జరిగిన నష్టం ఎలా అని వాళ్ళను అడిగితే వారి వద్ద సమాధానం లేదు, ఈ సీజన్ మొదలైనప్పటినుండి మరీముస్త్యాల గ్రామం నుండి 'ఇరవై ఐదు' లారీల ధాన్యం ఐకెపి సెంటర్ వారు తీసుకొని వెళ్లగా ఒక్కొక్క లారీకి 'ఎనమిది' నుంచి 'పది' క్వింటాల్ వడ్లు లాస్ అయినట్టు రైతులు గ్రహించారు సుమారు 'రెండువందల' క్వింటాళ్ల వరి ధాన్యం గోల్మాల్ జరిగినట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ప్రభుత్వం స్పందించి మాకు జరిగిన నష్టాన్ని చెల్లించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు ఒక పక్క వాతావరణం లోని మార్పులు వర్షాలు కురుస్తుండడంతో వరి ధాన్యం కొనుగోలులో ఆలస్యం అవుతుందని వర్షాలకు వడ్లు తడిసి తాము,నష్టపోతున్నామని అధికారులు వేగంగా ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు బాధతో తమ గోడు వెళ్ళబోసుకున్నారు

# లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టర్?

**లంచం తీసుకుంటూ ఏసీపీ కి పట్టుబడింది, ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టార్ అరుణ, ఆమెను ఏసీబీ అధికారులు ఈరోజు వలవేసి నేరుగా పట్టుకున్నా రు.లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టర్**



మన ప్రజా ప్రతి నిధి//ఖమ్మం జిల్లా:మే 26:లంచం తీసుకుంటూ ఏసీపీ కి పట్టుబడింది, ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టార్ అరుణ, ఆమెను ఏసీబీ అధికారులు ఈరోజు వలవేసి నేరుగా పట్టుకున్నా రు. వివరాల ప్రకారం. ఖమ్మం జిల్లా.రూరల్ మండలం తల్లంపాడు గ్రామానికి చెందినబీబీ ఓ వ్యక్తి 2వేల గజాలు తన కొడుకు పేరు మీద గిఫ్ట్ డీడ్ కోసం సబ్ రిజిస్టర్ అరుణ ను ఆశ్రయించగా రూ.యాభై వేలు డిమాండ్ చేసింది. దీంతో గత్యంతరం లేక బాధితులు ఏసీబీ ని ఆశ్రయించారు. ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో డాకుమెంట్స్ రైటర్ పుచ్చాకాయల వెంకటేశ్వర రావు ద్వారా గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ కు రూ. 30 వేలు లంచం ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది.ఈ మేరకు సోమవారం రిజిస్ట్రేషన్ చేసేందుకు డాకుమెంట్స్ రైటర్ పుచ్చాకాయల వెంకటేశ్వర రావు ద్వారా రూ.30 వేలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో ఏసీబీ దాడి చేసి పట్టుకున్నారు. గత 9 నెలల క్రితమే సబ్ రిజిస్టర్ అరుణ వరంగల్ జిల్లా నుంచి బదిలీ పై రూరల్ కు వచ్చింది. ఈ దాడుల్లో ఏసీబీ అధికారు లు పాల్గొన్నారు. 26లంచం తీసుకుంటూ ఏసీపీ కి పట్టుబడింది, ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టార్ అరుణ, ఆమెను ఏసీబీ అధికారులు ఈరోజు వలవేసి నేరుగా పట్టుకున్నా రు. వివరాల ప్రకారం. ఖమ్మం జిల్లా.రూరల్ మండలం తల్లంపాడు గ్రామానికి చెందినబీబీ ఓ వ్యక్తి 2వేల గజాలు తన కొడుకు పేరు మీద గిఫ్ట్ డీడ్ కోసం సబ్ రిజిస్టర్ అరుణ ను ఆశ్రయించగా రూ.యాభై వేలు డిమాండ్ చేసింది. దీంతో గత్యంతరం లేక బాధితులు ఏసీబీ ని ఆశ్రయించారు. ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో డాకుమెంట్స్ రైటర్ పుచ్చాకాయల వెంకటేశ్వర రావు ద్వారా గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ కు రూ. 30 వేలు లంచం ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది.ఈ మేరకు సోమవారం రిజిస్ట్రేషన్ చేసేందుకు డాకుమెంట్స్ రైటర్ పుచ్చాకాయల వెంకటేశ్వర రావు ద్వారా రూ.30 వేలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో ఏసీబీ దాడి చేసి పట్టుకున్నారు. గత 9 నెలల క్రితమే సబ్ రిజిస్టర్ అరుణ వరంగల్ జిల్లా నుంచి బదిలీ పై రూరల్ కు వచ్చింది. ఈ దాడుల్లో ఏసీబీ అధికారు లు పాల్గొన్నారు.

## మంత్రివర్గంలో షబ్బీర్ అలీ కి చోటు కల్పించాలి
## పార్టీ మారని నాయకుడిని గుర్తించాలి



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట జిల్లా :కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షాబుద్దీన్ సుదీర్ఘ అనుభవమున్న సీనియర్ నాయకునికి రాష్ట్ర కేబినెట్లో చోటు కల్పిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సలహాలు సూచనలు ఇస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు మాజీ మంత్రివర్యులు షబ్బీర్ అలీ ఎంతో తోడ్పాటు అందిస్తాడని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షాబుద్దీన్ తెలిపారు. జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేసిన అపూర్వ అనుభవం కలిగిన నాయకుడు, మైనార్టీల కోసం ఎంతో సహాయ సహకారాలు అందించి, నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని, కామారెడ్డి,నిజామాబాద్ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతర కృషి చేస్తున్న అలుపెరుగని నాయకుడు షబ్బీర్ అలీ కి కచ్చితంగా రేవంత్ రెడ్డి క్యాబినెట్లో చోటు కల్పించాలని ఆయన కోరారు. రంజాన్ పర్వదినం పురస్కరించుకొని ముస్లిం పేదలకు రంజాన్ కిట్లను సొంత డబ్బులతో అందించి వారిని ఆదుకున్నారని, పేద ప్రజల కోసం నిరంతరం తాపత్రయపడే వ్యక్తి ని రాష్ట్ర క్యాబినెట్లో అవకాశం కల్పిస్తే ఆయన మరింత సేవా కార్యక్రమాల్లో పాల్గొనే అవకాశం ఉందని, మరియు కాంగ్రెస్ పార్టీ రాబోయే కాలంలో మరింత బలపడుతుంది అని అన్నారు. అధిష్టానం ఆలోచించి షబ్బీర్ అలీ కి రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పిస్తే ఎంతో బాగుంటుందన్నారు.

## క్షేత్ర సందర్శనకు వెళ్లిన ఆయిల్ పామ్ రైతులు



మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్ :ఆయిల్ పామ్ తోటల సాగులో మెలుకువలు తెలుసుకొనేందుకు హుజూర్ నగర్ డివిజన్ పరిధిలోని మండలాలకు చెందిన పలువురు రైతులు సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని పశ్చిమ గోదావరి జిల్లా లోని అంపాపురం నకు క్షేత్ర సందర్శనకు వెళ్లారు. ఇట్టి కార్యక్రమంను డివిజన్ ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారిని ప్రదీప్తి జెండా ఊపి ప్రారంభించారు. హుజుర్నగర్ డివిజన్ మండలాల్లో ఆయిల్ పామ్ తోటల సాగు చేయాలనుకునే రైతులు క్షేత్ర సందర్శకు వెళ్లి ఆయిల్ పామ్ సాగుచేస్తున్న రైతులతో ముఖా ముకి చర్చించారు. ఈసందర్భంగా పంట సాగులో ఉండే కష్టా, నష్టాలు, పంట దిగుబడి, పంటను అమ్ముకునే విధానాన్ని నేరుగా అభ్యుదయ రైతులనుండి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అంపా పురంలో ఉన్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరిని రైతులు సందర్శించి అక్కడ ఉన్న సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రాంతీయ ఉద్యాన అధికారిని ప్రదీప్తి పతంజలి ఆయిల్ పామ్ కంపెనీ జిల్లా మేనేజర్ జే హరీష్, జూనియర్ ఫీల్డ్ ఆఫీసర్ సాయి , క్షేత్ర సహాయకులు రవి తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## నైపుణ్యా శిక్షణ తరగతులు

మన ప్రజా ప్రతినిధి// లక్షెట్టిపేట,మే 26:తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సొసైటీ పరిధిలోని గురుకుల విద్యార్థులకు ఉద్యోగ,ఉపాధి రంగాలకు సంబంధించి నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు లక్షెట్టిపేట సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల ప్రిన్సిపాల్ కె.రమా కళ్యాణి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.టెన్త్,ఐటిఐ,పాలిటెక్నిక్,డిగ్రీ పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు,ప్రస్తుతం ఫైనల్ ఇయర్ చదువుతున్న గురుకుల విద్యార్థులకు ప్రత్యేక నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు.ఉన్నతి ఫౌండేషన్ సహకారంతో స్పోకెన్ ఇంగ్లిష్,లైఫ్ స్కిల్స్,జీవన నైపుణ్యాలు,హెచ్.ఆర్ సంబంధిత విషయాల్లో స్కిల్స్,ఇంటర్వ్యూ అంశాలపై శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. జూన్ మూడో వారం నుంచి ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు.ఈ అవకాశాన్ని వినియోగించుకొని శిక్షణ పొందవచ్చునని ప్రిన్సిపల్ తెలియజేశారు.